వేములవాడ టౌన్: యోగాసనం వేస్తున్న విద్యార్థి

ముస్తాబాద్: ఆవునూర్ పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు

గాంధీ చౌక్: యోగా చేస్తున్న జిల్లా జడ్జి ప్రేమలత, న్యాయవాదులు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- జిల్లా వ్యాప్తంగా యోగా దినోత్సవం
- ఆసనాలు వేసి ప్రాముఖ్యతను వివరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం జిల్లావ్యాప్తంగా జరుపుకొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆసనాలు వేసి యోగా ప్రాముఖ్యతను వివరించారు. నిత్యం యోగా సాధనతో మానసిక ఒత్తిడి దూరమై.. సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు.

తెలంగాణ చౌక్, జూన్ 21: యోగాతో ప్రశాంతమైన జీవనం సొంతం చేసుకోవచ్చునని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. జిల్లా కేంద్రంలోని బతుకమ్మఘాట్ వద్ద పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా అనునిత్యం శ్రమించే అధికారులు, సిబ్బంది నిత్య యోగా సాధన ద్వారా తమ ఆరోగ్యంపై పట్టు సాధించవచ్చని తెలిపారు. యోగా శిక్షకులతో కలిసి ఎస్పీ, అధికారులు, సిబ్బంది యోగాసనాలు వేశారు. ఇక్కడ ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు చంద్రశేఖర్‌రెడ్డి, నాగేంద్రాచారి, సీఐలు, సదన్‌కుమార్, అనిల్‌కుమార్, మధుకర్, ప్రవీణ్‌కుమార్, శ్రీలత, ఆర్‌ఐలు, యోగా గురువు శ్రీనివాస్, ఎస్‌ఐలు ఉన్నారు.

తెలంగాణచౌక్: జిల్లా కేంద్రంలోని బతుకమ్మఘాట్ వద్ద యోగా చేస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల కోర్టు ఆవరణలో ..

గాంధీ చౌక్, జూన్ 21: సిరిసిల్ల కోర్టు ఆవరణలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత, న్యాయవాదులు వేడుకల్లో పాల్గొని యోగాసనాలు వేశారు. ఇక్కడ సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్, జూనియర్ సివిల్ జడ్జి సృజన, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవ రెడ్డి, యోగా గురువు శ్రీనివాస్, న్యాయవాదులు రవీందర్‌రావు, అంజయ్య, వెంకటి, కృష్ణ, వేణు, మల్లేశ్, పుష్పలత, జ్యోతి, అలేఖ్య, తదితరులు ఉన్నారు.

ఇల్లంతకుంట, జూన్ 21: అనంతారంలో యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో ర్యాలీ తీయగా, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి హాజరయ్యారు. మండల కేంద్రంలోని వాణినికేతన్ పాఠశాలతోపాటు పెద్దలింగాపూర్ పాఠశాలలలో విద్యార్థులతో యోగా చేయించారు. ఇక్కడ ఎంపీవో చంద్రయ్య, కార్యదర్శి, ఉపాధ్యాయులు ఉన్నారు.

రుద్రంగి, జూన్ 21: మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు, కరస్పాండెంట్ ఎలిగేటి నరేశ్, పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకటరెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, సురేశ్ ఉన్నారు.

ముస్తాబాద్, జూన్ 21: ఆవునూరు ఉన్నత పాఠశాలలో యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఇక్కడ హెచ్‌ఎం మద్దికుంట లక్ష్మణ్ ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, జూన్ 21: మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, తంగళ్లపల్లిలోని తెలంగాణ గిరిజన మహిళా సంక్షేమ డిగ్రీ కళాశాలలో యోగా గురువు ఉప్పుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేయించారు. మండెపల్లి శివారులోని ప్రభుత్వ వయోవృద్ధాశ్రమంలో యోగా దినోత్సవాన్ని జరుపుకొన్నారు.

వేములవాడ టౌన్, జూన్ 21: పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఇక్కడ కొమురవెల్లి శ్రీనివాస్, మంచాల కైలాసం, గర్శకుర్తి వెంకటేశ్వర్లు, మోటూరి మధు, విద్యార్థులు ఉన్నారు. అలాగే పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర సంస్కృత విద్యాసంస్థలో యోగా ప్రా ముఖ్యత, ధ్యానం గొప్పతనాన్ని యోగా గురువు సత్యనారాయణ, డాక్టర్ రవీందర్‌రెడ్డి విద్యార్థులకు వివరించారు. ఇక్కడ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆవుల మల్లారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

చందుర్తి, జూన్ 21: మల్యాలలోని జిల్లా పరిషత్ పాఠశాలలో స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. మాస్టర్ లింగంపల్లి మధు యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఇక్కడ ఉపాధ్యాయులు, సేవా సమితి సభ్యులు సతీశ్, మధుసూదన్, సుధాకర్, రాజు, వంశీ ఉన్నారు.

వేములవాడ టౌన్: శిశుమందిర్ పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

చందుర్తి: యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

రుద్రంగి: యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పార్టీ శ్రేణులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

గంభీరావుపేట: సముద్రలింగాపూర్‌లో మల్లవరం సదాశివరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

గంభీరావుపేట/ సిరిసిల్ల రూరల్/ సిరిసిల్ల టౌన్/ఎల్లారెడ్డిపేట, జూన్ 21: అధైర్యపడొద్దు.. అన్నివిధాలా అండగా ఉంటామని బాధిత కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసానిచ్చారు. గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మల్లవరం సదాశివరెడ్డి వారం క్రితం మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం ఆయన పరామర్శించారు. అలాగే సింగిల్ విండో మాజీ డైరెక్టర్ మల్లవరం మధుసూదన్‌రెడ్డి కొడుకు మణిదీప్‌రెడ్డి ఇటీవల మృతిచెందగా, వారిని ఓదార్చారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, మాజీ సర్పంచులు మోతె రాజిరెడ్డి, కేశవరావు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ ఎర్ర రామాంజగౌడ్, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, కమ్మరి రాజారాం, కామి డి సదాశివరెడ్డి, ఎర్ర ఎల్లాగౌడ్, జంగంపల్లి శేఖర్‌గౌడ్, అందె సుభాష్, రాకేశ్, వెంకటేశ్, బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

- తంగళ్లపల్లి మండలం జిల్లెల్లకు చెందిన తాండ్ర శ్రీనివాసరావు తల్లి సుశీలమ్మ ఇటీవల మృతి చెందింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం పరామర్శించారు. ఇక్కడ సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాట్ల మధు ఉన్నారు.
- జిల్లా కేంద్రంలోని పద్మశాలీ కల్యాణ మండపంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో ది-సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంకు నూతన పాలకవర్గం అభినందన సభ నిర్వహించారు. ఇక్కడ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, అర్బన్ బ్యాంకు చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, అర్బన్ బ్యాంకు డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్లు, గాజుల నారాయణ, గడ్డం విఠల్, గాజుల బాలయ్య, గుండ్లపల్లి శ్రీనివాస్, నాయకుడు బొల్లి రామ్మోహన్ పాల్గొన్నారు.
- ఎల్లారెడ్డిపేట మండలం పదిరలో అంబేద్కర్ విగ్రహాన్ని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణతో కలిసి రామన్న ఆవిష్కరించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, మాజీ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి, నాయకులు అందె సుభాష్, కొండ రమేశ్, గుళ్లపల్లి నర్సింహారెడ్డి, ఎడ్ల సందీప్, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను సన్మానిస్తున్న అర్బన్ బ్యాంకు పాలకవర్గ సభ్యులు

మెరుగైన వైద్య సేవలందించాలి

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా
- కోనరావుపేట పీహెచ్‌సీ తనిఖీ
- కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష

కోనరావుపేట: పీహెచ్‌సీలో ఇన్‌పేషంట్ వార్డును పరిశీలిస్తున్న కలెక్టర్

కోనరావుపేట, జూన్21: రోగులకు మెరుగైన సేవలందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. మందులు అందజేసే గది, పరీక్షలు చేసే ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డును పరిశీలించారు. అనంతరం దవాఖాన ఆవరణను పరిశీలించి మెడికల్ ఆఫీసర్‌కు పలు సూచనలు చేశారు. ఈ నెలలో ఇప్పటివరకు 24 మంది డెలివరీ అయ్యారని కలెక్టర్‌కు మెడికల్ ఆఫీసర్ వివరించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఇక్కడ మెడికల్ ఆఫీసర్ వేణుమాధవ్, తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్ ఉన్నారు.

వైద్య కళాశాల సందర్శన

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రెండో బైపాస్ రహదారి సమీపంలో ఉన్న జిల్లా వైద్య కళాశాలను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా క్షేత్రస్థాయిలో సందర్శించారు. అనాటమీ, ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లు, లెక్చర్‌హాల్‌లు పరిశీలించారు. కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకుల వివరాలను ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు.

ప్రగతిలో ఉన్న పనులను పూర్తి చేయాలి

కలెక్టరేట్, జూన్ 21: రహదారులు, భవనాలశాఖ ఆధ్వర్యంలో ప్రగతిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. శుక్రవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో రహదారులు, భవనాలశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న పనుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. ఆర్అండ్‌బీ ఈఈ శ్యామ్‌సుందర్, డీఈ శాంతయ్య, ఏఈలు కిరణ్, సతీశ్, నరేందర్ ఉన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇక్కడ డీఆర్డీవో శేషాద్రి, డీపీవో వీరబుచ్చయ్య, డీఎంహెచ్‌వో సుమన్‌మోహన్‌రావు, డీఈవో రమేశ్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేశ్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, డీడబ్ల్యూవో లక్ష్మీరాజం, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ విజయ్‌కుమార్, అధికారులు జానకి, శివప్రసాద్, మోహన్‌రెడ్డి, వినోద్‌కుమార్, సర్వర్‌మియా పాల్గొన్నారు.

మహనీయుడు జయశంకర్ సార్

- జిల్లా వ్యాప్తంగా తెలంగాణ సిద్ధాంతకర్తకు ఘన నివాళి


సిరిసిల్ల టౌన్: తెలంగాణ భవన్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జయశంకర్ సార్ చిత్రపటానికి అధికారులు ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. ప్రతిఒక్కరూ జయశంకర్ సార్‌ను ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

– సిరిసిల్ల టౌన్/వేములవాడ/ ముస్తాబాద్, జూన్ 21

జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ నేతలు కుంబాల మల్లారెడ్డి, గజభీంకార్ రాజన్న, మాట్ల మధు, జక్కుల నాగరాజు, కందుకూరి రామాగౌడ్, ప్రేమకుమార్, చిరంజీవి, రాజు ఉన్నారు.

- వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో వెన్నంటి ఉన్న జయశంకర్ సార్ ఎప్పటికీ ప్రజల గుండెల్లోనే నిలిచి ఉన్నారని కొనియాడారు. ఇక్కడ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి రామచందర్, నాయకులు రామతీర్థపు రాజు, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, కమలాకర్ రెడ్డి, కొండ నర్సయ్య, వెంకట్‌రెడ్డి, మైలారపు రాము ఉన్నారు. అలాగే శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్స్ సేవ్స్ సొసైటీ వేములవాడ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని సంఘ భవనంలో బోగోజి ఆంజనేయులు చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇక్కడ అధ్యక్షుడు ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం, వేములవాడ పట్టణ ప్రధాన కార్యదర్శి స్తంభంపల్లి శ్రీధర్, గౌరవాధ్యక్షులు దర్శనాల శంకరయ్య, సనుగుల నాగభూషణం, ఉపాధ్యక్షులు కొతపల్లి శ్రీనివాస్, కాసర్ల కరుణాకర్, కంచర్ల రమేశ్, సంయుక్త కార్యదర్శి వేములవాడ వీరాచారి సంకోజి రామలింగం, దర్శనాల రాజు, రాజూరి వెంకటాచారి, రాజు, రమేశ్, రవి ఉన్నారు.
- ముస్తాబాద్ మండలంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని నిర్వహించారు. మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు చింతోజి బాలయ్య ఆధ్వర్యంలో జయశంకర్ సార్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వేములవాడ: తెలంగాణచౌక్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

ముస్తాబాద్: జయశంకర్ సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మున్సిపల్ తైబజారుకు వేలం

వేములవాడ, జూన్21: మున్సిపల్ పరిధిలోని తైబజార్ ఫీజులు వసూలు కోసం ఈ నెల 25న వేలంపాట నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ అన్వేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూలై 1నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు ఫీజులు వసూలు చేసుకునేందుకుగానూ వేలం నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే మున్సిపల్‌కు సంబంధించిన మెయిన్ రోడ్డు, జాతర గ్రామంలోని దుకాణాలను కూడా వేలం నిర్వహిస్తున్నామని చెప్పారు. తై బజార్ వేలం పాటకు హాజరయ్యే కాంట్రాక్టర్లు ఏదైనా జాతీయ బ్యాంక్‌లో ₹1.50లక్షలు వేములవాడ పుర పాలక సంఘం పేరుమీద డీడీ తీయాలన్నారు. దుకాణాల వేలంపాటలో పాల్గొనేవారు ₹ 25వేల డిపాజిట్ లేదా డీడీ ద్వారా ఈ నెల 24లోగా కార్యాలయంలో అందజేయాలన్నారు. అలాగే ₹18లక్షల సాల్వెన్సీ సర్టిఫికెట్ లేదా 6చెక్కులు, నో డ్యూ సర్టిఫికెట్లతోపాటు డీడీ జతపరిచి అందజేయాలన్నారు. అన్ని పత్రాలు సమర్పించిన వారికి మాత్రమే 25న ఉదయం 11గంటలకు తైబజార్ దుకాణాల వేలంపాటకు అనుమతి ఉంటుందని చెప్పారు.

దొంగల బీభత్సం

సిరిసిల్ల రూరల్, జూన్ 21: తంగళ్లపల్లి మండలంలో దొంగలు బీభత్సం సృష్టించారు. దేశాయిపల్లె, మల్లాపూర్‌లో గురువారం రాత్రి వేళలో చోరీలకు పాల్పడ్డారు. దేశాయిపల్లెలో తెల్ల పరశురాములు ఇంట్లోని సామగ్రిని చిందర వందరగా చేసి, ₹4వేలు, మల్లాపూర్‌లో తాటిపల్లి బాలకిషన్, ఎడ్ల రమేశ్ సెల్‌ఫోన్లు ఎత్తుకెళ్లారు. అలాగే అరుబయట నిద్రిస్తున్న బాస ఎల్లవ్వ మెడలో నుంచి మూడున్నర తులాల పుస్తెలతాడు లాక్కెళ్లి బైక్‌పై పరాయ్యారు. వరుస చోరీలతో రెండు గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐ సుధాకర్ ఘటనా స్థలానికి చేరుకుని విరణ చేపట్టారు.

కలెక్టర్‌ను కలిసిన యాదగిరి రావు

సిరిసిల్ల రూరల్, జూన్ 21: కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూను నవతేజ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ చైర్మ న్ గంద్ర యాదగిరిరావు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌కు పుష్ప గుచ్ఛం అందించి విషెస్ చెప్పారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్నయాదగిరిరావు

ఆర్టీసీ బస్సులో మహిళ వీరంగం

వేములవాడ రూరల్, జూన్21: ఓ మహిళ బస్సులో వీరంగం సృష్టించింది. వేములవాడ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు సిద్దిపేటకు వెళ్తుండగా ఎక్కి హల్‌చల్ చేసింది. స్థానికుల వివరాల ప్రకారం.. వేములవాడ బస్టాండ్‌లో సిద్దిపేట బస్సు ఎక్కిన ఓ మహిళ వద్ద నుంచి దుర్వాసన రావడంతో ప్రయాణికులు అభ్యంతరం తెలిపారు. సదరు మహిళ అసభ్య ప్రవర్తనపై కండక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కండక్టర్, డ్రైవర్‌పైన ఆమె దుర్భాషలాడడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. అప్పటికే మహిళ తన వద్ద ఉన్న కత్తితో రభస చేసింది. బ్లూకోల్ట్స్ సిబ్బం ది అక్కడి చేరుకొని సదరు మహిళను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దాదాపు గంట పాటు తిప్పాపూర్ శివారులోనే బస్సు నిలిచిపోయింది.

7న నేతన్నల పోరు యాత్ర

కలెక్టరేట్, జూన్ 21: సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించి వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని నివారించి నేతన్నలందరికీ ఉపాధి కల్పించాలని కోరుతూ జూలై 7న సిరిసిల్ల నుంచి నేతన్నల పోరుయాత్ర ప్రారంభిస్తామని తెలంగాణ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేశ్ పేర్కొన్నారు. సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూనగర్ భవాని ఫంక్షన్ హాల్‌లో నేతన్నలతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో కొనసాగిన పథకాలను కాంగ్రెస్ సర్కారు రద్దు చేయడం సరికాదన్నారు. బతుకమ్మ చీరలు, క్రిస్మస్, రంజాన్ కానుకలకు అవసరమైన వస్త్రాల ఉత్పత్తి నిలిపివేయడంతో కార్మికులకు ఉపాధి లేకుండాపోయిందన్నారు. వస్త్ర పరిశ్రమలోని ప్రధాన సమస్యలన్నీ పరిష్కరించాలని కోరుతూ జూలై 7 నుంచి రాష్ట్ర వ్యాప్తం గా పోరుయాత్ర ప్రారంభించనున్నట్లు తెలిపారు. జూలై 15న వేలాది మందితో హైదరాబాద్ సచివాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూశం రమేశ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ల్లారెడ్డి, కార్యదర్శి కోడం రమణ, రాజశేఖర్, గోనె పరశురాములు, నక్క దేవదాస్, సత్యం ఉన్నారు.

మాట్లాడుతున్న కూరపాటి రమేశ్

పనులు పూర్తి చేయాలి

ఎల్లారెడ్డిపేట, జూన్ 21: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులు త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ గౌతమి అధికారులకు సూచించారు. శుక్రవారం అల్మాస్‌పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈవో రమేశ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఇక్కడ ఎంపీడీవో సత్త య్య, హెచ్ ఎం కుమారస్వామి ఉన్నారు.

సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

ఇల్లంతకుంట, జూన్ 21: సర్కారు బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీపీ వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లు అందజేశారు. ఇక్కడ ఎంపీటీసీ నర్సయ్య, నాయకులు బాలరాజు, హెచ్‌ఎం శారద ఉన్నారు.

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

వేములవాడ, జూన్ 21: పట్టణంలోని చెక్కపల్లి రోడ్డులో గల సబ్‌స్టేషన్ మరమ్మతులో భాగంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని సెస్ ఏఈ సిద్ధార్థ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని రాజన్న ఆలయం, ప్రధాన రహదారి, ఉప్పుగడ్డ వీధి, బద్ది పోచమ్మ వీధి, సుభాష్‌నగర్, భగవంతరావునగర్, సుబ్రమణ్యంనగర్, సాయినగర్, రాజీవ్‌నగర్, బాలనగర్, న్యూ అర్బన్ కాలనీ, మార్కండేయనగర్, పోలీస్‌స్టేషన్ ఏరియా, చాణక్య దవాఖాన ఏరియా, కోరుట్ల బస్టాండ్, మల్లారం రహదారి, చెక్కపల్లి రోడ్‌లో ఉదయం 9 నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

23నుంచి అధ్యయనోత్సవాలు

వేములవాడ టౌన్, జూన్ 21: రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో ఈ నెల 23 నుంచి 27 వరకు అధ్యయనోత్సవాలను ఘనంగా నిర్వహించనునట్లు రాజన్న ఆలయ ఇన్‌చార్జి ఈవో రామకృష్ణ వెల్లడించారు. 27న ఉదయం 11.55గంటల నుంచి శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

వేములవాడ రూరల్, జూన్ 21: ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి పేర్కొన్నారు. నాగయ్యపల్లి శివారులో వేములవాడ–కోరుట్ల రహదారిపై రబ్బర్ స్పీడ్ బ్రేక్‌లను శుక్రవారం ఆయన వేయించారు. ఈ ప్రాంతంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుండటంతో ఎస్పీ అఖిల్‌మహాజన్ ఆదేశాల ప్రకారం రబ్బర్ స్పీడ్ బ్రేకులు వేయించామన్నారు.

శాంతి భద్రతల పర్యవేక్షణే ధ్యేయం

- ఎస్పీ అఖిల్ మహాజన్
- జిల్లావ్యాప్తంగా విస్తృత తనిఖీలు

వేములవాడ, జూన్ 21: ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు ఎప్పటికప్పుడు శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్నామని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా వ్యా ప్తంగా నాకాబందీ నిర్వహిం చి వాహనాల తనిఖీ చేపట్టా రు. వేములవాడ పట్టణంలో నిి తిప్పాపూర్ వద్ద వాహన తనిఖీలను ఆయన పరిశీలిం చి మాట్లాడారు. జిల్లాలోకి వచ్చే అన్ని రహదారులు, మండల కేంద్రా ల్లో పోలీస్ అధికారులు బృందాలుగా ఏర్పడి ముమ్మర తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల వివరా లు సేకరించి, వారి వాహనాల పత్రాలను పరిశీలించామని తెలిపారు. జిల్లాలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగితే డయల్ 100కి కాల్ చేయాలని సూచించారు. నిబంధనల విరుద్ధంగా వాహనాలు నడిపినా.. మైనర్లుకు వాహనాలు ఇచ్చినా కఠిన చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల ద్వారా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. తన వెంట డీఎస్పీలు నాగేంద్రాచారి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఐలు వీరప్రసాద్, సదన్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న ఎస్పీ

సిరిసిల్ల రూరల్, జూన్ 21: ఎస్పీ అఖిల్ మహాజన్ మానవత్వాన్ని చాటుకున్నారు. తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారులోని కేసీఆర్‌నగర్‌లో కాల్వ లక్ష్మణ్ శుక్రవారం మృతి చెందాడు. లక్ష్మణ్‌ది నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియలు నిర్వహించే స్థోమత లేదు. స్థానికులు చందాలు పోగుచేసుకుని, అంత్యక్రియలు చేస్తామని నిర్ణయించుకున్నారు. కాలనీకి చెందిన బీఆర్ఎస్ నేత కట్ట రవి వాట్సాప్ ద్వారా ఈ విషయం ఎస్పీ దృష్టికి తీసుకెళ్లాడు. ఆయన వెంటనే స్పందించి ఎస్ఐ సుధాకర్, సిబ్బందిని పంపించి అంత్యక్రియలు జరిపించారు. ఈ సందర్భంగా ఎస్పీకి కేసీఆర్‌నగర్ కాలనీ వాసులు కృతజ్ఞలు తెలిపారు.

ఒకరిపై కేసు

ఎల్లారెడ్డిపేట, జూన్ 21: మండల కేంద్రా నికి చెందిన కులేరి దీప్తికుమార్‌పై దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో కిషన్‌రావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన చింతకింది భాను, నిఖిల్, మరో యువకుడు దారి పక్కనే మూత్ర విసర న చేస్తుండగా, దీప్తికుమార్ అభ్యంతరం వ్యక్తం చేశాడు. దీంతో కోపోద్రిక్తులైన ఆ ముగ్గురు యువకులు దీప్తికుమార్‌పై దాడి చేశారు. దీప్తికుమార్ ఠాణాలో ఫిర్యాదు చేయగా, ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌హె చ్‌వో కిషన్‌రావు తెలిపారు.

కార్మికులకు వైద్య పరీక్షలు

వేములవాడ, జూన్ 21: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సీఎస్ సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించా రు. మధుమేహం, థైరాయిడ్ విటమిన్ డీ, ఊపిరితిత్తులు, కిడ్నీ, లివర్, గుండె, క్యాన్సర్, ఎలర్జీతోపాటు దాదాపు 52 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య పరీక్షలు చేశారు. ఇక్కడ సీఎస్సీ జిల్లా కోఆర్డినేటర్ మెరుగు శ్రీనివాసులు, సీసీ మహేశ్, సిబ్బంది ఉన్నారు.

స్వగ్రామానికి చేరిన మృతదేహం

ఎల్లారెడ్డిపేట, జూన్ 21:నారాయణపూర్‌కు చెందిన శీతల చంద్రయ్య మాల్దీవ్స్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందగా శుక్రవారం మృతదేహం స్వగ్రామానికి చేరుకున్నది. బ్రిడ్జి నిర్మాణ పనుల్లో రెండు క్రేన్ల మధ్య ఇరుక్కుని మృతి చెందాడు. ఇంటికి చేరుకున్న మృతదేహాన్ని చూసి భార్య పోషవ్వ కన్నీరుమున్నీరుగా విలపించింది.